


రాత్రి తొమ్మిగంటలు! అంత మహా పట్టణం అప్పుడే గాఢనిద్రలో మునిగినట్లు ఎటుచూసినా గాఢాంధకారం! కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి! మనుష్య సంచారం లేదు...ఎటుచూసినా నిశబ్దం... రోజూ విడతెగని జనప్రవాహం కదలాడే రోడ్లు అన్నీ నిర్మానుష్యమై వున్నాయి. అంత పెద్ద పట్టణమూ ఏ దేవతాగ్రహానికో గురిఅయి శాపగ్రస్తఅయి శిలగా మారి పోయినట్లు నిశ్చలంగా నిలబడ్డ రోడ్లు మాత్రం కనిపిస్తున్నాయి... మనుష్యులందరిని మంత్రించి కదలకుండా చేసేసినట్లు అందరూ యిళ్లల్లో బిగుసుకుపోయారు. చివరికో రాక్షసులు ఊరిమీదపడి దోచుకోడానికి వస్తే అంతా భయంతో యిళ్లల్లో దాంకున్నట్లుండిపోయారు ... ఆ రాక్షసు అడుగుల చప్పుళ్లలా గస్తీ తిరుగుతున్న పి. ఆర్. పి. బూట్ల టకటకలు ప్రజల గుండెలమీద సవారి చేస్తున్నట్లున్నాయి ... ఆ రాక్షసులు బరువుగా ఊపిరితీస్తున్నట్లు మధ్యమధ్య పి. ఆర్. పి జీపులు, వేన్లు రోడ్లమీద రొదచేసుకుంటూ పహరా కాస్తున్నాయి... యిళ్ల కిటికీలలోంచి కనబడే క్రొవ్వొత్తి హరికెన్‌లాంతర్ల గుడ్డి వెలుగూ లేకపోతే ఆ పట్టణం పూర్తిగా ఏ మారణాయుధానికో నేలమట్టమయిపోయిందనుకునే ఆస్కారం వుంది.

ప్రజలంతా యిళ్లల్లో తలుపులు బిగించుకుని, వున్నదేదో తిని, మరి ఆ చీకట్లో చేసేదేంలేక నిద్రపోవడానికి ప్రయత్నిస్తున్నారు కొందరు. ఆ అదృష్టానికి నోచుకోని కొందరు ఇంటికి రాని భర్త గురించో, కొడుకుల గురించో ఆదుర్దా పడుతూ ఎక్కడున్నారో, ఏమయ్యారో అనుకుంటూ ఇంట్లో వుండలేక, బయటికి వెళ్లలేక తచ్చాడుతూ ఆదుర్దాపడుతున్నారు... పడుకున్నవాళ్లకి నిద్రపట్టకుండా గుండెలమీద ధన్‌ధన్‌మని రిజర్వు పోలీసుల బూట్ల చప్పుడు అదరగొడ్తోంది.

ప్రజాజీవితం ఎక్కడికక్కడ స్తంభించి పోయిన ఆ కాళరాత్రి ... ఆ చీకట్లో ... పార్వతమ్మ అలా మంచంమీద మేకులా కూర్చుంది.

'ఎంత సేపలాకూర్చుంటావు...పడుకో..' పడుకో' అన్నారు సీతారామయ్యగారు మూడోసారి. ఆమె మాట్లాడలేదు. ఆమె కళ్లు కిటికీలోంచి చీకటిని చీల్చుకుని అంధకారంలోకి చూస్తున్నాయి.

'పడుకో పార్వతీ, ఎంతకని అలా కూర్చుంటావు... ఈ కర్ఫ్యూ వుండగా వాడిప్పుడింటికి ఎలా రాగలడు...'

'ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో ... ఏమయ్యాడో... ఎలా నిద్రపోనండీ...తిండి తిన్నాడో లేదో, మధ్యాహ్నం రెండుగంటల కింట్లోంచి వెళ్లాడు ... ఏమయ్యాడో...' ఆవిడ గొంతు పట్టుకుంది.

'ఎక్కడో ఏ స్నేహితుడింటోనే వుండిపోయి వుంటాడు, నీవిలా బెంగపడి యిప్పుడు చెయ్యగలిగింది ఏముంది?...అయినా వాడికి బుద్ధిలేదు...కర్ఫ్యూ పెట్టాలని తెలిసి తిన్నగా యింటికి తగలడకుండా ఏం చేస్తున్నాడు...' కోపంగా అన్నారు సీతారామయ్యగారు. ఆయన మనసులో నూ కొడుకు పట్ల ఆదుర్దాగా వుండకుండా ఎలా వుంటుంది! ఆదుర్దాపడడం మినహా ఏం చెయ్యలేని నిస్సహాయతలో ఆయనకి కోపం వస్తోంది.

'వద్దురా నాయనా యింట్లోంచి వెళ్ళకురా అంటే విన్నాడా? ... వద్దురాబాబూ యీ గొడవల్లో తల దూర్చకురా అని నెత్తి కొట్టుకు చెప్పాను. నా మాట లక్ష్యం వుంటేనా! బజార్లో సాయంత్రం కాల్పులు జరిగాయట. ఇద్దరు కుర్రాళ్లు చచ్చిపోయారట, పదిమందికి దెబ్బలు తగిలాయట

[illegible] ఏదో గొడవలో వున్నాడో ఏమిటో...ఆ మాట విన్న దగ్గర నించి వాళ్ళకాళ్ళూ చేతులు ఆడడం లేదు... ఏమయ్యాడో, ఎక్కడున్నాడో...' అంటూ ఇంక మాట్లాడలేక పోయింది.

'ఏదొచ్చినా ముందీ స్టూడెంట్సుకే... అన్నింటికీ మేమున్నాం అని తయారవుతారు...వాళ్ళకోసం మనం యిలా బెంగలు పెట్టుకు చావడం,...కానీ, మన అదృష్టం బాగావుంటే అలా అవుతుంది...దేముడి మీద భారం వేయడం మినహా మనం ఏం చెయ్యగలం— చెప్పగలమా, వాళ్లని ఆపగలమా?...'

'ఏమిటండీ యీ గొడవ...యింకెన్నాళ్ళండీ...ఎప్పటికి తగ్గుతుంది యీ గొడవ ...ఎన్నాళ్లింకా ఈ బాధలు! చదువు సంధ్యలు లేకుండా పిల్లలు తిరుగుతున్నారు. ఆఫీసులు లేవు, జీతాలు లేవు... అసలెందుకండీ ఈ అల్లర్లు...' అధమం రోజుకో సారన్నా పార్వతమ్మ అమాయకంగా ప్రశ్నవేస్తుంది.

పాపం పాతకాలం పార్వతమ్మకి యీ 'ముల్కీ' గొడవేమిటో ఎంత చెప్పినా అర్థం కాదు! ఈ ఆందోళన ఏమిటో, ఈ ఆవేశాలు, కక్షలు ఏమిటో బోధపడదు! యీ బంద్‌లు, కర్ఫ్యూలు, పోలీసులు, కాల్పులు, యిదంతా ఎందుకో అర్థం కాదు. బంద్‌కి అర్థం ఏమిటో...తెలియక పోయినా ఆ రోజు బజార్లో ఏమీ దొరకవని, కర్ఫ్యూ అంటే మనుష్యులు యిళ్ళలోంచి బయటికి వెళ్ళకూడదని మాత్రం యిప్పుడిప్పుడు తెలుస్తోంది...ఆంధ్రులు, హైదరాబాదు వాళ్ళు వేరవడానికి దెబ్బలాడుకుంటున్నారని...యింట్లో కొడుకు, తండ్రి మాట్లాడుకునే మాటల వల్ల యిప్పుడిప్పుడు కొద్దిగా అర్థం అవుతూంది. 'వేరవడం ఎందుకండీ, హైదరాబాదువాళ్ళ తెలుగు భాష కాదా!' అంటుంది. మహా మహా నాయకులే ఆ ప్రశ్నకి జవాబు చెప్పలేక తల క్రిందులవుతూంటే ఆ తండ్రీ కొడుకులు ఏమని జవాబివ్వ గలరు! 'నీ కర్థం కాదులే వూరుకో' అని విసుక్కుంటారు తప్ప ఆవిడకి విడమర్చి చెప్పరు, కరెంటు లేక చీకట్లో తడుముకుంటూ వంట చేసుకోడానికి పైపుల్లో నీళ్ళు రాక బిందెడు నీళ్ళకి కావా అవస్థపడే వేళ, పాలు రాక ఏ డబ్బా

# గట్టు తెగింది

పాలతోనో కాఫీ త్రాగాల్సి వచ్చినప్పుడు, ఆ డబ్బాలకీ కరువొచ్చి బ్లాకులో కొండ ఎక్కి మాయమయిపోయినప్పుడు ఉత్త కాఫీ డికాషన్ తాగాల్సివచ్చినప్పుడు, యిల్లు కదలడానికిలేక కూర నార కొనుక్కునే వీలులేక ఏ ఊరగాయతోనో అన్నం తినాల్సివచ్చినపుడు, పని మనుష్యులు రాక యింటెడు చాకిరి చేసుకుంటున్నంతసేపు... కాలేజీలు, స్కూళ్ళు లేక పిల్లలు గోల యింట్లో భరించలేక ఆవిడ...'ఏం గొడవమ్మా ... దిక్కుమాలిన గోల...తిని కూర్చోక ఎందుకొచ్చిన దెబ్బలాటలంట. ఎప్పుడూ ఏదో గోల...చదువు సంధ్యలు లేక పిల్లలు బలాదూరులా తిరుగుతున్నారు...ఈ రైళ్ళు కూడా ఆపుచేసేస్తున్నారు, ప్రయాణాలు చేయాల్సిన వాళ్ళెలా చస్తారనుకున్నారో ... అమ్మాయికి ఏడు నెలలు నిండిపోతాయి ...యీ గొడవ ఇలా వుండగా రైళ్ళుకూడా సరిగా లేనపుడు అల్లుడు అమ్మాయిని పంపనంటాడు...ఈ గొడవ ఎప్పటికి తగ్గేను, అదెప్పుడొస్తుందో —ఒకపలేని పిల్ల ఎలా చేసుకుంటుందో... నేనుండీ లేనిదాన్నయ్యాను ... ఈ గొడవ ఎప్పుడు తగ్గుతుందో అదెప్పుడు వస్తుందో ...విస్సుగాడి పెళ్ళి మాఘ మాసంలో పెట్టుకున్నాం ముహూర్తం...యీ గొడవ ఇలా వుంటే యింకేం పెళ్ళి ... కుదరక కుదరక సంబంధం కుదిరిందంటే ఆ ఆలస్యానికి తోడు యీ ఆలస్యం ఒకటి... ఏమిటో పాడు గోల...' రోజల్లా ప్రతి సందర్భంలో ఆవిడ విసుక్కుంటూనే వుంటుంది,గట్టిగానే.

'వూరుకో అమ్మా, నీ కెంతసేపూ అక్కయ్య పురుడు, అన్నయ్య పెళ్ళి గోల, పాలు లేవో, కూరలు లేవో అవే గోల తప్ప...అవతల పరిస్థితి ఎలా వుందో... ప్రజలు ఎలా నిగ్గోలు చితికిపోతున్నారో నీకేం తెలుసు, మనుష్యుల ప్రాణాలకి గడ్డి పోచ విలువనీయకుండా కాల్చి పారేస్తూంటే ...పాలో,...కూరలో అంటావేమిటి! ఎన్ని త్యాగాలుచేస్తే స్వాతంత్ర్యం వచ్చింది, మరి కెన్ని త్యాగాలు చేస్తేనా మనం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవాలి, యీ మాత్రం కష్టాలకి ఓర్చుకోలేకపోతే యీ మాత్రం త్యాగాలు చేయలేకపోతే మనం యింకేం సాధించగలం ?' ఉడుకురక్తంలో వున్న కొడుకు ఆవేశంతో ఉద్రేకంతో తల్లి చాదస్తం మాటలకి విసుక్కుంటూ కేక లేస్తాడు. ఆమెలో లోపించిన దేశభక్తిని విరశిస్తాడు.

కొడుకు బయటకు వెళ్తున్నప్పుడల్లా 'వెళ్ళద్దురా నాయనా, నీ వెందుకు తల దూరుస్తావు యిలాంటి వాటిల్లో...నామాట వినరా' అంటూ ఆదుర్దాగా గోల పెడుతుంది. బతిమాలో, కోపగించో కొడుకుని వీధిలోకి వెళ్ళకుండా చెయ్యాలని తాపత్రయ పడుతుంది. ఉడుకురక్తం పొంగులారే ఆ కొడుకుకి తల్లి ఆదుర్దా ఎలా తెలుస్తుంది. ఆవిడ వంక కోపంగా విసనగా చూస్తాడు.

'ఇదిగో అమ్మా... నీలాంటి వాళ్ళుండ బట్టే ఆంధ్రుల గతి యిలా వుంది...నీ కొడుకు యింట్లో కదపులో చల్ల కదల కుండా కూర్చోవాలి, తక్కినవాళ్ళంతా పోరాడి సాధిస్తే అప్పుడు నీ కొడుకు కాలేజీలో చదివి, ఉద్యోగాలు సంపాదించుకుంటాడు...అవునా..ఆంధ్రులని ఐకమత్యం లేనివాళ్ళని వూరికే అన్నారా ... నీలాంటి వాళ్ళుండబట్టే...' దూకుడుగా అంటాడు. పార్వతమ్మ ఏం మాట్లాడలేక విసుక్కుంటుంది. 'ఏమోరా నాయనా అన్ని ఆవేశాలూ నీకే,ఆ సుబ్బమ్మగారి మనవడు చూడు ఇల్లు వదలకుండా బుద్ధిగా యింట్లో కూర్చుని చదువుకుంటాడు...'

'ఆ...ఆ...వాడో ఆడారివెధవ...తప్పు... తప్పు —అలా అని ఆడవాళ్లని అవమానించ కూడదు... ఆడవాళ్ళూ మాతో సమానంగా ఈ సమరంలో పాల్గొంటున్నారు...నాతోటి వాళ్లందరికీ లేని ప్రాణభయం నాకేనా ... నేనేనా ఏమిచెయ్యకుండా చేతులు ముడుచుకుని యింట్లో కూర్చుంటాను...' ఆవేశంతో, ఉద్రేకంతో ఊగిపోతూ అంటాడు.


'అవును నాయనా బజార్లంట గొంతులు చించుకుంటూ తిరగడం, బస్సులు తగలెట్టడం, ఏది కనిపిస్తే అది విరక్కొట్టడం, రైళ్ల లైన్లు పీకడం, రాళ్ళు రువ్వడం యిదంటా దేశభక్తి అంటే ... బస్సులు తగలెట్టుకుంటే, రైళ్ళు లేక పోతే, చదువులుపోతే ఎవరికిరా నష్టం... ఎవరిని ఉద్ధరించడానికిరా ఈ గోల అబ్బా...!

# గట్టు తెగింది

'నీకేం తెలీదు ఊరుకో అమ్మా... యింత గొడవ జరిగితేనే కాని పట్టించుకుంటారనుకుంటున్నావా...ఎక్కడో ఢిల్లీలో కూర్చున్నవాళ్లకి మా గోడు మామూలుగా వినిపిస్తుందనుకుంటున్నావా?... ప్రతీదానికి యింత రాద్ధాంతం జరిగితేతప్ప నాయకులకి చురుకు పుట్టదు...'

'బాగుంది నాయనా అయినా నాకు తెలీక అడుగుతా, ... యిలా యెప్పుడూ ఎవరో ఒకరు దేనికోదానికి గొడవచేస్తూ వుంటే పాపం ఆ 'ఇందిరమ్మ' మాత్రం ఏం చేస్తుందిరా, అన్నింటికి అంటే వాళ్లు మాత్రం ఏం చేస్తారురా...యిప్పుడు ఇక్కడ యిలా ప్రత్యేకరాష్ట్రం యిస్తే, మరెవరో చాలామంది గొడవచేస్తారని, ఆలోచిస్తున్నారని మీ నాన్న అన్నారు ... రేపొద్దున వాళ్లందరికీ కూడా అడిగినవన్నీ యిలా యిస్తూ చింతకని పోతారు...అయినా వున్నవాళ్ళ వుండకుండా ముందు వాళ్ళతో ఎందుకు కలవాలి,... యిప్పుడెందుకు వాళ్ళు ముఖం ఈ కీచులాడుకోడం...'

'అదే అసలు జరిగిన పొరపాటు, అప్పుడు ఈ నాయకులంతా కలిసి అటూ యిటూ ప్రజాలోకం తెలియకుండా వాళ్లిష్టంవచ్చిన నిర్ణయాలు చేసేసుకుని ఒప్పందాలు చేసుకున్నారట, విశాలాంధ్ర కోసం! ప్రజలఅభీష్టం, సమ్మతం. అప్పుడు ఎవరికీ అక్కరలేకపోయింది... నిజం బైటకి వచ్చాక ... ఆ నిర్ణయాలు యిలా అటు ప్రజానీకానికి అసంతుష్టి కారణమైంది... ఈనాడు దాని ఫలితం అనుభవించేది అమాయక ప్రజలు అయ్యారు ... యింత దాకా వచ్చాక, యిలా ఒకరిపట్ల ఒకరు ద్వేషంతో కొట్టుకునేకంటే విడిపోవడం మంచిది. ఇద్దరికి రాజీ కుదరదని బోధపడ్డాక యింకా సమైక్యత కావాలని ఆశించడం వ్యర్థం. అది యింక జరగదు ... అన్నదమ్ములు ఆస్తులు పంచుకు విడిపోవడం లేదూ, అలాగే ఇదీనూ, అవనీ, ముక్కలవనీ దేశం... ఈ అయిన ముక్కలకి యిదో ముక్క తోడు అవుతుంది. అంతేగాని దేశంలో యెక్కడా లేని యెవరికీ లేని రూలు ఆంధ్రులకొక్కరికే నెత్తిన రుద్దితే ఆ అన్యాయాన్ని మేం యింకా సహించం. ఏమయినా సరే మా రక్తం ధారపోస్తాం, ప్రాణాలు త్యాగం చేస్తాం ... యీ అన్యాయాన్ని ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంటాం... చివరి వరకు పోరాడుతాం ...ఆంధ్రులంటే అసమర్థులు కాదని నిరూపిస్తాం...మేం పోరాడేది అన్యాయంతో — న్యాయం ఎప్పటికన్నా గెలుస్తుంది...' పిడికిలి బిగించి ఉద్రేకంగా ఉపన్యసిస్తున్నట్లు అంటున్న కొడుకుని వింతగా చూస్తుంది ఆమె, ఆ ఆవేశం, ఉద్రేకం కొడుకులోనే గాదు,...కొడుకు కోసం యింటికి వచ్చే కుర్రాళ్ళందరిలోనూ — ఒకటే ఉత్సాహం ఉద్రేకం...! ఏదో ఏ ఆటో, సినిమా చూడ్డానికో వెళ్ళినంత ఉత్సాహంగా, చావంటే భయమన్నా లేకుండా అందరూ కట్టకట్టుకుని గుంపులు గుంపులుగా లేసుకుంటూ, నవ్వుకుంటూ పరిగెడుతున్నారు ... 'ఒరేయ్ యివాళ 'ఆల్ ఇండియా రేడియో' దగ్గిర పికెటింగ్ చెయ్యాలిరా' అనో, ఫలానా పోస్టాఫీసు తగలబెట్టాలనో, రైలుస్టేషను మీద దాడి చెయ్యాలంటునో చెప్పుకుంటూ చేతి కందిన ఏ కర్రో పట్టుకుని పోతోమంటూ పరిగెడుతున్న కుర్రాళ్లని చూస్తూ, వీళ్లకింత భయం లేదేమిటి చెప్మా, ఇలా తయారయ్యారేమిటి అనుకుంటూ విస్తుపోతుంది, యిదంతా దేశభక్తేనా అనుకుంటుంది, చదువుకుంటున్న కుర్రాళ్లు సరే, అంట్లు తోమే అప్పి, పాలు పోసే నరసమ్మ, చాకలి అందరూ ఒకటే గోల. 'పండు దొరికింది గదా అని యిలా ఏదో వంకన ప్రతిరోజూ పని ఎగగొడితే ఎలాగే...' అంటే 'ఏటమ్మగోరూ...ఊరంతా అట్టుడికి పోతంటే గిన్నెలంటారేటి, మాకు పాణం మీద తీపి నేదేంటి, రోడ్డుమీదకి వస్తే కాల్చి పారేస్తాండారు పోలీసోళ్లు' అంటుంది. 'దొంగముండ. కర్ఫ్యూ వుండగా గాని, ఉత్తప్పుడు ఇది రోడ్డుమీద ఊరికే నడిచి వస్తూంటే కాల్చి పారేస్తారా ఎక్కడన్నా' విసుక్కుంటూ గొణుక్కుంటుంది ఆవిడ ఏం చెయ్యలేక. 'ఇవి పాలా నీళ్లా' అంటే చాలు పాలమనిషి భారతం విప్పుతుంది. 'ఏమిటమ్మగారు...యింకాయియ్యనాపోస్తున్నా మీకుపాల ఒడిక గదా అని...ఊర్లో పాలచుక్క లేదు. వంటి పిల్లలకి కూడా పాలు లేక ఏడుస్తున్నారు...మావోళ్ళందరూ శేరుకి శేరు నీళ్లు కలిపి మూడు రూపాయలకమ్ముతున్నారు... నేనింకా మీకాపాటి యిస్తున్నాను...' అంటుంది ఉద్ధరిస్తున్నట్టు... దాన్నని ఏం లాభం...నిజం అంతే! పాలేమిటి, కూరలేమిటి. దినుసులేమిటి ఏదడిగితే దాని ధరలు రెండింతలు మూడింతలు పెరిగిపోయాయి. కొన్ని అసలు మార్కెట్లో కనిపించడం లేదు. వో ప్రక్క దేశభక్తి, త్యాగం అంటూనే, అందివచ్చినమేరా, అవకాశమున్నంత వరకు ఈ అవకాశంలో డబ్బు చేసుకోవాలనుకునే — మనుష్యుల స్వార్థం



పార్వతమ్మకి ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఏడయితేనేం— ఏవరు పెడితేనేం—నిప్పు అంటించారు. అది అంటుకుంది. దావానలంలా, నాలుగు వైపులా రాజుకుంది. ఆ కారు చిచ్చుని యింక ఆర్పడం వివరితరం కాదని అందరికి అర్ధమవసాగింది. సమైక్యత కుదరదని, రాజీకుదరదని అర్ధమవసాగింది నాయకులకి! యిటు అటు సంతృప్తికరంగా నిర్ణయాలు చేయడం అన్నది అసంభవమని వేర్పాటు తప్పదని అందరికి బోధపడింది. అది జరిగేలోపల యింకెందరు ప్రాణాలు కోల్పోవాలో, యింకెంత ఆస్తినష్టం జరగాలో...ప్రజలు యింకెన్నిరోజులు అవస్థపడాలో దేవుడి కెరిక!

* * *

మర్నాడు ఉదయం ఓ రెండు గంటలు కర్ఫ్యూ తొలగించారు, ప్రజలు అవసరాల కోసం!

వెంటనే నేల యీనినట్లు, పుట్టలోంచి బయటకు వచ్చిన చీమల బారులా...ఎక్కడ పడితే అక్కడ మనుషులు... ఆ రెండు గంటలలో తమ తమ పనులు పూర్తి చేసుకోవాలన్న ఆరాటంలో పరిగెడుతున్నారు మనుషులు ... అప్పటికప్పుడు దుకాణాలు తెరిచేశారు...ఎటు చూసినా హడావిడి... గాభరా...

కర్ఫ్యూ తొలగించిన పది నిమిషాలకి హడావిడిగా యింటికి వచ్చాడు ప్రసాద్. రాత్రంతా కలతబడిన మనసుతో నిద్ర లేకుండా కొడుకుకోసం ఆరాటపడ్డ పార్వతమ్మ—కొడుకు కంటపడగానే అప్పటివరకు పడ్డ ఆరాటం మరిచి కోపంగా, ఏడు రెళ్ళింది. 'ఏమిరా, కర్ఫ్యూ పెట్టగానే యింటికి రాకుండా ఎక్కడేడుస్తున్నావురా, రాత్రంతా నీకోసం ఏమయ్యావోనని ఏడుస్తూ కూర్చోవాలా...ఆ మాత్రం బుద్ధి వుండక్కరలేదురా...' కొడుకు మొహం చూసిన ఆవిడ వాగ్ధోరణి ఆగింది. 'అదేమిటిరా అలా వున్నావు. రాత్రి భోజనం చెయ్యలేదా ఏమిటి, అయ్యోయ్యో ... ఆ మొహం ఏమిటిరా అలా వుంది, అసలెక్కడున్నావురా రాత్రి...యింకా ఏ స్నేహితుడింట్లోనో వున్నావనుకున్నాం... ఏం జరిగిందిరా... ?' ఆవిడ ఆదుర్దాగా కొడుకు నుదురు ముట్టుకు చూసింది. ప్రసాద్ మొహం ఒక్క రాత్రిలో గుర్తుపట్టలేనంతగా మారింది, మొహం పాలిపోయి, వడలిబడి,


## క్రొత్త నటీనటులు కావలెను

అంతా క్రొత్త నటీనటులతో, ఈస్ట్‌మన్ కలర్‌లో, పూర్తి అవుట్‌డోర్ గుంటూరు జిల్లాలో నిర్మించబడు తెలుగు సాంఘిక చిత్రంలో హీరో, హీరోయిన్, మరియు సహాయ పాత్రలు నటించుటకు అందము, ఆకర్షణ, నటనాసక్తిగల యువతీ యువకులు కావలెను. ఉత్సాహవంతులు తమ అర్హతలు తెలియజేస్తూ రెండురకాల ఫోటోలతో 10—7—73 తేదీలోపు దరఖాస్తులు పంపుకోవచ్చును.

అడ్రసు: చిత్రా గట్టుపల్లి, మంగళగిరి రోడ్డు,
గుంటూరు—1, ఫోన్: 20419.




MFGRS: PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

ఏజెంట్లు: (1) పి.ఎ. ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణ వీధి, విజయవాడ—1 (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం.ప్ర.)

సుప్రసిద్ధ విద్యా సంస్థ | స్థాపితము : 6—6—1949

## శ్రీ రామా రూరల్ కళాశాల (గురుకులము)

లాల్ బహదూర్ గార్డెన్స్ - చిలుమూరు
(వయా) అనంతవరం, తెనాలి R.M.S. గుంటూరు జిల్లా.

పునః ప్రారంభము } 10–6–1973
ప్రవేశము }

అయిదవ తరగతి నుండి (7వ తరగతి ప్రైవేటు పరీక్ష తర్ఫీదుతోపాటు)
ఆంధ్ర మెట్రిక్ వరకు సుశిక్షణ.

మా సంస్థ సామాన్య గ్రామీణమయ్యు మాత్ర సంస్థయై నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లో గల పట్టణాలైన నిజామాబాద్, వరంగల్, మధిర, భువనగిరి, రాజమండ్రి, పాలకొల్లు, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, తెనాలి, బాపట్ల, ఒంగోలు, రేపల్లె, నెల్లూరు, కర్నూలు, అనంతపురంలోను తత్ప్రాంతమందును గల తల్లిదండ్రుల నాకర్షించినది. తమ బిడ్డలను పంపి, తల్లిదండ్రులు తగు ప్రయోజనాన్ని పొందుచున్నారు. మరియు ప్రవాసాంధ్ర విద్యార్థుల చదువులకు తగు నవకాశమిచ్చుచున్నది. గత సంవత్సరం జరిగిన ఒడుదుడుకులకు లోనుగాక, సక్రమ పద్ధతులలో నడచిన యొక సంస్థయని మన్నన లందినది మా సంస్థ. విజ్ఞానవంతులు మా సంస్థలోని విశేషాన్ని వివరాలను గమనించి బిడ్డల విజ్ఞానాభివృద్ధికి దోహదమిత్తురు గాక!

లేబరేటరీ, హాస్టల్ వసతులు కలవు.

నియమావళి వివరములకు : ఫోన్ నెం. 39, కొల్లూరు.

| మేనేజరు | ప్రిన్సిపాల్ |
| --- | --- |
| కొలసాని వెంకటసుబ్బయ్య చౌదరి | కె. ఎం. మధుసూదనరావు M.A.B.Ed. |

## రు. 71,000

లిటిక్విజ్ నెం. 114 & 115 లో

గెలవండి

ముగింపు తేది : 10—7—73.

పొల్యూషన్ 15—7—73.

నీక్లీ కాన్‌టెస్టులలో కూడా కల్పుతుంది.

లిటిక్విజ్ వీక్లీ ఉచిత కాపీకి వ్రాయండి :

లిట్ క్విజ్ ప్రైవేట్ లిమిటెడ్,

బొంబాయి—7. (400—007)

దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత-డి.గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం

(ప్రైవేట్) లిమిటెడ్

కొత్త తయారీ

హోం సినిమా ప్రొజెక్టర్




సినిమా హాల్సులోవలె ఇంటి వద్దనే మీ కుటుంబము & మిత్రులతో స్క్రీనుపైన (35 ఎం.ఎం.) ఫిలించిత్రములు రంగులలో నటించుట, డాన్సుచేయుట చూడవచ్చును. ఎలెక్ట్రిక్ బల్బు లేక టార్చి బ్యాటరీతో ప్రొజెక్టరును నడుపవచ్చును. 25 గజములుఫిలిం & (Illus) స్లైడులు ఉచితం. ధర రు. 30 & పోస్టేజి రు. 6. జర్మన్ మాడల్ (Sup) ధర రు. 45 & పోస్టేజి రు. 7. రిఫ్లైన్డు స్క్రీను ధర రు. 5. అదనపు ఫిలిం 1 గజం 25 పైసలు.

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

(లైసెన్సు అక్కరలేదు)

దొంగలు మరియు క్రూర మృగముల భయంమండి రష్యన్ మాడల్ పిస్టలుతో రక్షించుకొండు.



డ్రామాలకు, సర్కస్ ఆటలకు ఉపయోగకరమైనది. 100 షాట్లు ఉచితం. ధర రు. 12.50 మరియు పోస్టేజి రు. 2.50 డీలక్స్ (Sup) రు. 20. పోస్టేజి రు. 3. బెల్టు (Sup) తో కోవ్ లెదర్ కేస్ రు. 8. అదనపు షాట్లు 100 కి రు. 2.

STAR TRADING CO.

(WAP) Chhapeti, Aligarh (U.P.)


# గట్టు తెగింది

ఎర్రటి వాచిన కళ్ళు...చెదరిన క్రాపు... కళ్ళలో నీరసం కాక వ్యధ...నలిగిన మాసిన బట్టలు...కొడుకు అవతారం చూసి పార్వతమ్మ బెదిరింది ... ప్రసాద్ 'అమ్మా!' అంటూ చేతుల్లో మొహం కప్పుకుని కుర్చీలో కూలబడ్డాడు

'ఏం జరిగిందిరా ... అదేమిటిరా అలా వున్నావు?...' ఆవిడ భయం మరింత ఎక్కువయింది.

'అమ్మా, శ్రీనివాస్ చచ్చిపోయాడమ్మా ...చంపేసారమ్మా...' అంటూ బావురుమన్నాడు.

'ఆ...' పార్వతమ్మ నిర్ఘాంతపోయింది. 'ఎప్పుడురా ... అదెప్పుడురా ... ఎలా చచ్చిపోయాడురా...'

'నిన్న ఫైరింగులో గుండు తగిలింది... చచ్చిపోయాడు. సీనూ యింక లేడు...' చిన్నపిల్లాడిలా ఏడుస్తూ అన్నాడు ప్రసాద్.

'అయ్యో!'... పార్వతమ్మ అంతకంటే మాట్లాడలేకపోయింది. ఆవిడ గొంతుతో దుఃఖం అడ్డుపడింది. ఆవిడకళ్ళు నీళ్ళతో నిండిపోయాయి. శ్రీనివాస్–సీనూ...ఒకటో క్లాసునించి కాలేజివరకు కూడా కొడుకుతో కలిసి చదువుకుంటున్న ఆ కుర్రాడికి — ప్రసాద్‌కి ప్రాణస్నేహం అని ఆమెకి తెలుసు. ఒక కంచంలో తిని ఓ మంచంలో పడుకునే స్నేహం, ఇద్దరిదీ ... ఎన్నిసార్లో తన చేతుల్తో భోజనం పెట్టింది. 'పెద్దమ్మా' అంటూ చనువుగా పిలుస్తూ యింట్లో తిరిగే శ్రీనివాస్‌పట్ల ఆమెకి పుత్రవాత్సల్యం వుంది. కలిసి చదువుకుంటూ, కలిసి షికార్లు, సినిమాలు తిరుగుతూ ఇద్దరూ ఒకే ప్రాణంగా తిరిగారు యిన్నాళ్ళూ... శ్రీనివాస్ మరణం, అందులో దుర్మరణం కొడుకుమీద ఎంతలా దెబ్బతీసి వుంటుందో ఆవిడకి అర్థం అయింది. కళ్ళెదుట జరిగిన ఆ ఘాతుకానికి కొడుకు ఎంత చలించి వుంటాడో ఆమెకి అర్థం అయింది. పాపం వాళ్ళవాళ్ళకి ఒక్కడే కొడుకు. ఆ ... నింట్లో పుట్టాడు. అపురూపంగా పెరిగాడు! ఆఖరికి పట్టుమని ఇరవైయేళ్ళు నిండకుండానే దుర్మరణం...ఆ తల్లిదండ్రుల దుఃఖం తల్చుకుంటుంటే పార్వతమ్మ కడుపులో దేవినట్లయింది. ఆ క్షణంలో కొడుకు క్షేమంగా వున్నాడన్న సంతోషాన్ని శ్రీనివాస్ మరణించాడన్న నిజం అధిగమించింది:

'ఎంతకష్టం వచ్చిందిరా పాపం వాళ్ళకి, ఏ రోగమో వచ్చిపోవడం వేరు. యిలా వున్నపాటున చచ్చిపోతే వాళ్ళెలా భరిస్తున్నారో ఆ దుఃఖం ... అందుకే వద్దురా నాయనా ఇల్లువదిలి వెళ్ళకండ్రా అని మొత్తుకున్నాను. నామాట విన్నారా ... యెంతఘోరం జరిగిందీ ... ఓసారి వెళ్ళి చూసి వస్తానురా...మీనాన్న బజారెళ్ళారు, తొరగావస్తే వెళ్ళివద్దాం. మళ్ళీ కర్ఫ్యూ పెట్టేస్తారు గాబోలు...' ఏదేదో గాభరాగా అంటూ హడావిడి పడింది పార్వతమ్మ.

ప్రసాద్ కళ్ళు తుడుచుకున్నాడు: 'కొడుకు చచ్చిపోతే పాపం ఓదార్చడానికన్నా మనిషిలేకుండా వాళ్ళిద్దరే అలా ఒకరినొకరు ఓదార్చుకుంటూ కూర్చున్నారమ్మా. కర్ఫ్యూ పెట్టగానే ఎక్కడివాళ్ళక్కడ వుండిపోయారు ... సీనూ ఆస్పత్రికి తీసికెళ్ళే త్రోవలోనే చచ్చిపోయాడు...తీసికెళ్ళి డాక్టర్లు సర్టిఫికెట్లు యిచ్చాక మేం ఇంటికి తీసికెళ్ళాం...ఈ లోపలే కర్ఫ్యూ పెట్టేశారు, తక్కినవాళ్ళంతా ఇళ్ళకి పరిగెత్తారు... నేను వుండిపోయాను...'

'మంచిపని చేశావు...ఆమాత్రం మనిషి సాయం వుండకపోతే మరింత బెంగపడిపోయేవారు...'

'అబ్బా...నిన్న రాత్రంతా వాళ్ళ ఏడుపు చూడలేక పోయానమ్మా ... నేనేం చెప్పగలను, ఏమని ఓదార్చగలను ... చూడలేక పోయాను... వాళ్ళమ్మగారు మాటిమాటికి తెలివి తప్పిపోయేవారు...ఆయన, నేను అలా రాత్రంతా కూర్చున్నాం ... శవాన్ని తీసికెళ్ళడానికన్నా ఏం యేర్పాటులు చేయడానికి లేదు ... యిప్పుడింక వెళ్ళాలి ... గబగబా ఏర్పాటులుచేసి తీసికెళ్ళాలి ... ఒక్కసారి యింటికివచ్చి మీకుచెప్పి వెళ్ళాలని వచ్చాను కాస్త కాఫీ యివ్వమ్మా, త్రాగివెడతాను...' అంటూ హడావిడి పడ్డాడు వెళ్ళడానికి.

'మళ్ళీ వెడతావురా...అయ్యో వద్దురా ...మళ్ళీ కర్ఫ్యూ రెండు గంటలలో పెట్టేస్తున్నారు, ఎక్కడో ఎక్కడిపోతావు ...వెళ్ళవద్దురా నా మాట విను...మీరు చిన్నపిల్లవాళ్ళుగాదు, ఏదో గొడవ చేస్తారు, పోలీసులు మళ్ళీ కాలుస్తారు ... వెళ్ళొద్దు నాయనా, నా మాట విను...' కడుపు తీపితో ఆవిడ ఆదుర్దాగా గోలపెట్టింది.

'అమ్మా!' ప్రసాద్ తీక్షణంగా చూశాడు 'అవతల సీనూ చచ్చిపోయి...వాళ్ళ వాళ్ళు

చిన్నపోయస్థితిలో పంటరిగా వుంటే వెన్ను వెళ్ళిపోతుంటున్నావా... యిదే నీ కొడుకయి... ఒకరూ నీ యింటి గుమ్మం తొక్కకపోతే నీ కెలా వుంటుంది... ఈ సమయంలో యిలా మాట్లాడుతావా...యివాళ సీనూ అయ్యాడు, రేపు నేనయితే...' కఠినంగా అన్నాడు.

'వూరుకోరా నాయనా, ఎందుకురా అలాంటి మాటలు...నా మాట వినవూ... ఆఖరికి ఆ సీనులా నీవూ ఎప్పుడో ఏదో చేసి నా కడుపులో చిచ్చు పెడతావు, నాకు తెలుసు ... యిదంతా ఇందుకే వచ్చింది. నాలాంటివాళ్ళని ఏడిపించడానికే ఈ గొడవంతా వచ్చింది...' అని కంఠం రుద్ధమయింది. కొడుకు విసుగ్గా చూశాడు.

'వూరుకో అమ్మా... ఎప్పుడూ యిదే గోల నీకు, చస్తే ఏం, ఓ మంచి పనికోసం ఒకకోసం ప్రాణం యిచ్చే అదృష్టం కావాలన్నా అందరికీ రాదు, నాకేం చావంటే భయంలేదు. యీ పోలీసులు, యీ కర్ఫ్యూలు మమ్మల్నేం చెయ్యలేవు...మా ఆశయసిద్ధికోసం మేం అందరం ప్రాణాలియడానికి సిద్ధంగా వున్నాం ... యింత మాత్రానికే బెదిరి యింట్లో కూర్చునేటంత పిరికిపందలంకాం మేము... అందరిని పిలుస్తాను; అందరం కలుస్తాం ... సీమా అంతిమ యాత్రకి అందరం కలిసి పెద్దయెత్తున ఏర్పాట్లుచేసి ఊరంతా ఊరేగించాలని...ఊరేగించి, యింకెందరు యిలా ప్రాణాలర్పిస్తే తప్ప మన నాయకులకి మనకు పుట్టదా అని ప్రశ్నిస్తాం...' ఆవేశంగా అంటూ గుమ్మం దాటుతున్న కొడుక్కి పార్వతమ్మ గాభరాగా అడ్డు వెళ్ళింది...'వరేయ్...నా మాట వినరా... విడితే వెళ్ళావుగాని మళ్ళీ కర్ఫ్యూ పెట్టేలోగా తిరిగిరా నాయనా ... అనవసరంగా మొండితనంచేసి ప్రాణాలతో చెలగాటాలు ఆడకండిరా...' ఆవిడ మాటలు గాలిలో కలిసిపోయాయి ... ప్రసాద్ పరుగులాంటి నడకతో సందు తిరిగిపోయాడు.

ఎడా పెడా సంచులతో కూరలు, దినుసులు మోసుకొచ్చిన సీతారామయ్యగారు ఇంట్లోంచి దూసుకుపోతున్న కొడుకుని ఆదుర్దాగా గుమ్మంలో నిలబడి కేకలు పెడుతున్న భార్యని చూసి కాస్త ఆశ్చర్యంగా 'వీడు మళ్ళీ ఎక్కడికి పోతున్నాడు?' అని అడిగారు. అంతవరకు ఆరాటాన్ని, ఆవేదనని ఒంటరిగా అనుభవిస్తున్న పార్వతమ్మ భర్త కనపడగానే, అడగ్గానే తపేశంగా అంతా చెప్పుకొచ్చి...'వెళ్ళండీ, వాడ్ని పిలుచుకుని రండి. మీరు కేకలేస్తే వస్తాడు, త్వరగా వెళ్ళి తీసుకురండి, లేకపోతే యీ ఆవేశంలో ఏం అఘాయిత్యం చేస్తాడో... చెప్పి సెయ్యాడు...యివాళి రేకేం జరుగుతుందో...' ఆవిడ గోలపెడ్తూ తొందర చేసింది. అంతా విని నిట్టూర్చారు సీతారామయ్యగారు...'లాభంలేదు పార్వతీ...వాడ్ని ఆపడం మనవశంలో లేదు...బజార్లో చాలా




"బరకగా ఉండే
పాత కాలపు
పళ్ల పొడులు
మీ చిగుళ్లకు పళ్లకు
చెరుపు చేస్తాయి..."


# కాల్గేట్ టూత్ పౌడరుతో మీ చిగుళ్లను, పళ్లను కాపాడు కోండి. చెడు శ్వాసను అరికట్టండి !

పాతకాలపు బరకగా ఉండే పళ్ల పొడులు మీ చిగుళ్లకు, దంతాలకు చెరుపు చేస్తాయి, పళ్లపై నుండే ఎనామెలును అరగదీస్తాయి. కాల్గేట్ టూత్ పౌడరు అతి మెత్తగా ఉంటుంది. దాని లోని సునుపు ఇచ్చు పదార్థం మీ పళ్ల మీది పాచి పొరంను తొలగిస్తుంది. వాటిని తెల్లగా శుభ్రంగా చేస్తుంది. అది మీ చిగుళ్లను మృదువుగా తోముతుంది. కాల్గేట్ లోని పుష్కలమైన నురుగు నిచ్చే శక్తి పళ్ల సందుల లోనికి చొచ్చుకొనిపోయి చెడు వాసనను, దంతక్షయ కారకములైన-సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. అందువల్లనే, కాల్గేట్ టూత్ పౌడరు చెడు శ్వాసను తక్షణమే అరికట్టి, [illegible] నివారిస్తుంది. దాని వల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు కూడా!

...పొదుపైన
అధునాతన దంత సంరక్షణ
ఉండగా, పాత కాలపు
పళ్ల పొడి వాడటం దేనికి!

మీ కుటుంబం కోసం,
ఎకానమీ సైజు కాల్గేట్ టూత్
పౌడరు కొనండి ఈ నాడే!
నెలల తరబడి వస్తుం
చౌక డబ్బా!



# 'విద్యార్థులకి రాజకీయాలు అవసరం!'

'ఇప్పటి ప్రభుత్వం ఎలా వుంది? భవిష్యత్తులో మనకి ఎలాంటి ప్రభుత్వం కావాలి? తెలుసుకోడానికి స్టూడెంట్స్ పాలిటిక్స్‌లో వుండితీరాలి' —అన్నాడు ఏ. జి. అశోక్ సికిందరాబాదు నివాసి, ఉస్మానియాలో బిఎస్సీ ఫైనలియర్‌లో వున్నాడు.

అశోక్ స్టూడెంటు లీడరు.

'యూనివర్సిటీల్లో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. రిపేర్ చెయ్యాలంటే స్టూడెంట్స్ పార్టిసిపేషన్ తప్పకుండా వుండాలి' అన్నాడు. తన నాయకత్వంలో చేసిన మంచిపనుల గురించి చెప్పాడు.

అశోక్ అభ్యుదయవాది. ఆదర్శంగా నిలబడ్డాడని చెప్పడానికి, అతను

## క్యాంపస్ వ్యూ

చేసిన సాహసాలు అనేకం వున్నాయి.

'స్టూడెంట్స్ అంతా మంచివాళ్లే కాని మన రాజకీయనాయకులు తప్పుదారిన పట్టిస్తున్నారు. విద్యార్థులెప్పుడూ ఆత్మస్థైర్యంతో వుండాలి. స్వార్థం కూడదు. 'బ్రాడ్ బేస్డ్ మైండ్'తో ఆలోచించాలి' అంటూ సందేశాన్నిచ్చాడు.

'పరీక్షల్లోనూ ఎడ్యుకేషన్ సిస్టమ్‌లోనూ మార్పు రావాలి' అంటాడు అశోక్.

అతనికి 'ఫస్టు' పాలిటిక్స్ అంటే ఇష్టం. తర్వాత గార్డెనింగ్, డిబేటింగ్ అతని హాబీలు.

ఛేస్, హెరాల్డ్‌రాబిన్స్ అభిమాన రచయితలుగావున్న అశోక్ సినిమాలు ఎక్కువగానే చూస్తుంటాడు.


హిందీ తారల్లో శత్రుఘ్నసిన్హా, షర్మిలాటాగోర్ అభిమాన తారలు.

తెలుగులో నాగభూషణం, జమున.

ఇంగ్లీషులో రిచర్డ్‌బర్టన్, సోఫియాలారెన్ అంటే అభిమానం.

తెలుగులో మనుషులు మారాలి చిత్రం బాగా వచ్చిందట.

అశోక్ అందరి విద్యార్థుల్లాంటివాడు కాదు ప్రత్యేకమైన అభిలాషలు కలవాడని చెప్పడానికి మరో ఉదాహరణ: 'అయ్ వాంట్ టు సర్వ్ మై మదర్‌లాండ్. మిలిటరీకి వెళ్దామనుకుంటున్నాను. ఇది నా కల' అన్నాడు.



ఎ. జి. అశోక్

'ప్రేమ—పెళ్లి'మీద అభిప్రాయం అడిగాము.

'నా అభిరుచికి తగిన అమ్మాయి లభిస్తే ప్రేమించి పెళ్లిచేసుకోవడానికి నాకు అభ్యంతరం వుండదు' అన్నాడు. వరకట్నంమీద తీవ్రమైన అధిక్షేపణ కనబరిచాడు.

'పరీక్షలో పాలిటిక్స్‌వని చెయ్యకుండావుంటే తప్పకుండా పాసవుతాను' అన్నాడు అశోక్. బెస్టాఫ్ లక్...!

—సీతారాజు.

# గట్టు తెగింది

గొడవగా వుంది...నిన్న చచ్చిపోయిన, దెబ్బలు తగిలినవారి గురించి...యీ కుర్రాళ్లందరూ చాలా గొడవ ప్రారంభించారు. మళ్ళీ ఏదో గొడవ జరుగుతూంది, లాఠీచార్జి జరుగుతుంది ..మళ్లీ వెంటనే కర్ఫ్యూ పెట్టేస్తారనుకుంటున్నారు ... అందుకే గబగబా వచ్చేశాను ... కుర్రాళ్లందరూ ఆవేశంతో శివం ఎక్కిపోయి రాళ్లు రువ్వుతున్నారు...

'అయ్యయ్యో...అలాగండీ, వీడు కంపుని చేరేసి కుర్రాళ్లందరూకలిసి సీనూని ఊరేగింపుతో తీసికెడతారట ... పోలీసులమాట వినరుగాబోలు...మళ్లీ కాల్పులు జరుగుతాయోయేమిటో ... అలా చూస్తారేమిటండీ, నయానో భయానో వాణ్ని యింటికి లాక్కురండీ...'

'వాడు రాడు పార్వతీ, యిప్పుడు వాళ్లెవరిమాటా వినే స్థితిలో లేరు ... వాడు వస్తానన్నా పక్కనవాళ్లు రానిస్తారా ... డి. ఎస్. పి.ని ఘెరావో చేశారు ... ఏదో చాలా గొడవగా వుంది. మళ్ళీ షాపులు అవి మూసేస్తున్నారు...అందుకే ఏవో దొరికినవి నాలుగుకొని వచ్చేశాను...'

'మరెలాగండీ, మనం చూస్తూ వూరుకోవలసిందేనా!' ఆవిడ ఆరాటంగా అంది.

'అంతే...దేముడిమీద భారంవేసి వూరుకోవాలి, మన అదృష్టం ఎలావుంటే అలా జరుగుతుందనుకోవాలి... ప్రశాంతంగా పారే నదిని వరద వెల్లువవచ్చి కొట్టేసింది ... గట్టు తెగింది. ఆ ప్రవాహాన్నింక అడ్డగలగడం దుస్తరం ... ఆ గండి పూడ్చగలగడం ఎవరి శక్యం!... గండి పూడిస్తేగాని వెల్లువ ఆగదు ... వరద తగ్గితేకాని గండి పూడ్చడం జరగదు ... ప్రస్తుత పరిస్థితి యిది ... యింకా వెల్లువలో యెందరి ప్రాణాలు కోల్పోవాలో, యింకెంత నష్టం జరగాలో...ఇదంతా ఎందుకొచ్చిందో... ఏం జరుగుతుందో...' ఆయనలో ఆయన గొణుక్కుంటూ సీతారామయ్యగారు వంటింట్లో లోపలికి నడిచారు.

పార్వతమ్మ అయోమయంగా గుమ్మంలో నిలబడిపోయింది వీటో చూస్తూ. బహుశా ఆవిడ ఆ కనపడని దేముడిని కొడుకు క్షేమం కోసం ప్రార్థిస్తుందేమో! ●